Sakshi

Dt 07/02/18




# స్మార్ట్ సైకిల్

## మెట్రో స్టేషన్లలో అందుబాటులోకి స్మార్ట్ బైక్‌లు

**సనత్‌నగర్:** మెట్రో స్టేషన్లకు అనుసంధానంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ బైక్ స్టేషన్ల సేవలు ప్రారంభమయ్యాయి. తొలి దశలో మియాపూర్, జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి మెట్రో స్టేషన్లలో బైక్ స్టేషన్లు... మియాపూర్ జంక్షన్, జేఎన్టీయూ మెయిన్ గేట్, సైబర్ టవర్స్‌లలో ఫీడర్ బైక్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ట్రయల్ రన్ కొనసాగగా, మంగళవారం నుంచి అధికారికంగా వీటి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆయా స్టేషన్లలో మొత్తం 75 బైక్‌లు ఉన్నాయి. హైదరాబాద్ బైస్కిల్ క్లబ్ (హెచ్‌బీసీ), స్మార్ట్ బైక్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్‌లు సంయుక్తంగా ఈ సేవలు అందిస్తున్నాయి. ఈ బైక్‌ల వినియోగానికి సంబంధించిన మార్గదర్శకాలు, చార్జీల వివరాలను ఆయా సంస్థల ప్రతినిధులు బేగంపేట్‌లోని మనోహర్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఇప్పటికే సైబర్ టవర్స్‌లోని స్మార్ట్ బైక్ ఫీడర్ స్టేషన్‌కు ప్రపంచంలోనే అత్యుత్తమ బైక్ స్టేషన్‌గా గుర్తింపు లభించిందని తెలిపారు. వరల్డ్ సైక్లింగ్ అలయెన్స్ బోర్డు మెంబర్ డీపీ మనోహర్, నెక్స్ట్‌బైక్ జీఓబీహెచ్ డైరెక్టర్ సెబాస్టియన్ సెల్‌బుష్ (జర్మనీ), స్మార్ట్ బైక్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సీఓఓ, కో-ఫౌండర్ ధర్మిన్ దొంతంశెట్టి, హెచ్‌బీసీ వైస్ చైర్మన్ డాక్టర్ టి.సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. రెండేళ్లలో 5వేల స్మార్ట్ బైక్‌లు రోడ్లపై తిరగడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని మనోహర్ చెప్పారు.

### మెంబర్‌షిప్ ఇలా..

వినియోగదారులు స్మార్ట్‌బైక్‌మొబిలిటీ.కామ్ వెబ్‌సైట్, నెక్స్ట్‌బైక్ యాప్ ద్వారా సభ్యులుగా నమోదు చేసుకోవచ్చు.

- రూ.500 మొదట డిపాజిట్‌గా చెల్లించాలి.
- వారం, నెల, ఆరు నెలలు, సంవత్సరం.. ఇలా విభిన్న వ్యవధుల్లో మెంబర్‌షిప్ ఎంచుకోవచ్చు.
- సభ్యులకు మొదటి అరగంట రైడ్ ఉచితం.

### అంతా ఆటోమేటిక్..

బైక్ స్టేషన్లన్నీ పూర్తిగా ఆటోమేటెడ్ డాకింగ్ వ్యవస్థను కలిగి ఉన్నాయి. దీని ద్వారా వినియోగదారులు స్టేషన్‌లోకి సులభంగా వెళ్లి రావొచ్చు. బైక్‌లను కూడా ఈజీగా తీసుకోవచ్చు.. వాపస్ ఇవ్వొచ్చు. స్మార్ట్ బైక్ స్టేషన్‌ను జీపీఎస్ వ్యవస్థకు అనుసంధానించడంతో బైక్‌ను ఏ స్టేషన్ నుంచైనా తీసుకెళ్లి, ఏ స్టేషన్‌లోనైనా వదిలేయొచ్చు.

### పాస్ చార్జీలు ఇలా...

- వీక్లీ పాస్ రూ.199
- నెలకు రూ. 399
- ఆరు నెలలకు రూ.1,199
- సంవత్సరానికి రూ.1,999

గమనిక: వీటికి జీఎస్టీ అదనం.



స్మార్ట్‌బైక్‌లతో సంస్థల ప్రతినిధులు